ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10.10.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా నిన్న రాత్రి ముంబైలో కన్నుమూశారు. ఆయన మృతికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా పలువురు సంతాపం తెలిపారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేటి నుంచి రెండు రోజుల పాటు లావోస్ లోని వియంటియాన్‌లో పర్యటిస్తారు.
3. పశ్చిమాసియా ఉద్రిక్తతల మధ్య ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు , అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఫోన్ లో సంభాషించారు.
4. మహిళల టీ20 ప్రపంచ కప్ పోటీల్లో భాగంగా దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో భారత్-శ్రీలంకపై 82 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**TATA – CONDOLENCES:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా నిన్న రాత్రి ముంబైలో కన్నుమూశారు. 86 ఏళ్ల టాటా కొంతకాలంగా ముంబైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా అంత్యక్రియలు పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మరోవైపు టాటా మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా సంతాపం తెలిపారు. భారత్ విలువలతో కూడిన గొప్ప పారిశ్రామికవేత్తను కోల్పోయిందని ముర్ము తమ సంతాప సందేశంలో తెలిపారు. భారత పారిశ్రామికరంగంలో రతన్ టాటా ఎందరో వ్యాపారవేత్తలకు స్ఫూర్తిగా నిలిచారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ కొనియాడారు. రతన్ టాటా దార్శనికుడైన వ్యాపారవేత్త అని, దాతృత్వంలో ముందుండే మహామనిషి అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ సంతాప సందేశంలో తెలిపారు. రతన్ టాటా దేశాభివృద్ధికి తనను తాను నిస్వార్థంగా అంకితం చేసుకున్నారని కేంద్రహోంమంత్రి అమిత్ షా చెప్పారు. **NSD**

**PM – LAOS :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేటి నుంచి రెండు రోజుల పాటు లావోస్ లోని వియంటియాన్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో మోదీ 21వ ఆసియాన్-ఇండియా స దస్సు, 19వ తూర్పు

ఆసియా సదస్సులో పాల్గొంటారని విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి జైదీప్ మజుందార్ తెలిపారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ మజుందార్... ఆసియాన్-ఇండియా స దస్సుకు ప్రధానమంత్రి హాజరు కావడం ఇది పదోసారని చెప్పారు. లావోస్ ప్రధాన మంత్రి - సోనెక్సే సిఫాండోన్ ఆహ్వానం మేరకు మోదీ - వియంటియాన్ కు వెళ్తున్నారని చెప్పారు. ప్రధాన మంత్రి మోదీతో పాటు ఇతర ఆసియాన్ దేశాధి నేతలు - భారత్, ఆసియాన్ దేశాల మధ్య సంబంధాల పురోగతిని సమీక్షిస్తారు. **NSD**

**PREZ – VISIT :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చే ఆదివారం నుంచి ఏడు రోజుల పాటు అల్జీరియా, మౌరిటానియా, మలావిలలో పర్యటిస్తారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి దమ్ము రవి రాష్ట్రపతి పర్యటన వివరాలను న్యూఢిల్లీలో విలేకరుల కు తెలిపారు. ఆఫ్రికాతో భాగస్వామ్యాన్ని భారత్ మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ పర్యటన దోహదపడుతుందన్నారు . గత ఏడాది జి-20 కి భారత్ అధ్యక్షత వహించిన సమయంలో - ఆఫ్రికన్ యూనియన్ ప్రముఖ సభ్యదేశంగా మారిన తరుణంలో ఈ పర్యటన ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఆఫ్రికా లో 54 దేశా లు ఉన్నాయి. గ్లోబల్ సౌత్ ఎజెండా పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తి కనబరుస్తున్నారని దమ్ము రవి చెప్పారు. ఆఫ్రికాతో భాగస్వామ్యం మన దేశాభివృద్ధికి కీలకమైందన్నారు. భారత్ - ఆఫ్రికా దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యం పెరుగుతోందని , ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా దాదాపు 100 బిలియన్ డాలర్లుగా ఉందని కేంద్ర ఆర్థిక కార్యదర్శి తెలియజేశారు. **NSD**

**ARMY COMMANDERS CONFERENCE :** ఈ ఏడాదికి సంబంధించి ఆర్మీ కమాండర్ల రెండో సదస్సు మొదటి విడత సమావేశం సిక్కింలోని గ్యాంగ్ టక్ లో నేడు హైబ్రిడ్ మోడ్ లో జరగనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో భవిష్యత్ అవసరాల కోణంలో సంసిద్ధత, వ్యూహాలపై చర్చిస్తారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సదస్సుకు సంబంధించి రెండో విడత ఈనెల 28, 29 తేదీల్లో ఢిల్లీలో జరగనుంది. **NSD**

**HARYANA -BJP :** హర్యానాలో - భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో ఆ రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు పార్టీ సమాయత్తం అవుతోంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున ముఖ్యమంత్రి పదవి ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ సిద్ధంగా ఉన్నా రు. ఎన్నికల ప్రచారంలో కూడా , భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే , నయాబ్ సింగ్ సైనీ ముఖ్యమంత్రి అ వుతారని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇదిలా ఉండగా , మెజారిటీ సాధించిన తరువాత, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ లాల్ బరోలీ , తాత్కాలిక ముఖ్యమంత్రి నయాబ్

సింగ్ న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మో దీని కలిశారు. ఈ సమావేశంలో హర్యానాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు, ప్రమాణ స్వీకారంపై చర్చిం చారు. హర్యానా ప్రజలు వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఒక పార్టీకి అవకాశం ఇవ్వడం ఇదే తొలిసారి. 90 స్థానాలకు గానూ బిజెపికి 48 సీట్లు వచ్చి న సంగతి తెలిసిందే. **NSD**

**CABINET-BRIEFING:** రక్తహీనత, సూక్ష్మ పోషకాల లోపాన్ని తగ్గించేందుకు ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరాకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలో మంత్రివర్గ నిర్ణయాలను సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పోషకాహార భద్రతకు భరోసా కల్పించే - సమ్మిళిత అభివృద్ధికి ఇది ఒక ముందడుగని అన్నారు. గుజరాత్‌లోని లోథాల్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ కు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వివరించారు . రాజస్థాన్ , పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో 2 వేల 280 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ ప్రాజెక్టులకు 4 వేల 400 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందన్నారు. ఇది గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరుస్తుందని , రహదారులను సులభంగా అనుసంధానిస్తుందని చెప్పారు. **NSD**

**KARNATAKA - MALDIVES PRESIDENT :** మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు , ఆయన సతీమణి సాజిదా మహమ్మద్ రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న బెంగళూరు చేరుకున్నారు. రాజ్‌భవన్‌లో ముయిజ్జు దంపతులకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ విందు ఏర్పాటు చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ... ప్రథమ మహిళ సాజిదా మొహమ్మద్ బెంగళూరులో చదువుకున్నారని తెలిసి సంతోషం వ్యక్తం చేశారు. బెంగళూరులోని ప్రముఖ ఐటీ పరిశ్రమలతో భాగస్వామిగా ఉండటానికి మాల్దీవులు చూపుతున్న ఆసక్తిని కూడా ఆయన స్వాగతించారు. కర్ణాటక హస్తకళలు , చేనేత రంగా లను ప్రోత్సహించడానికి మాల్దీవులతో వాణిజ్య సంబంధాలను కూడా ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. అనంతరం ముయిజ్జు పరిశ్రమ ప్రముఖులతో సంభాషించారు. **NSD**

**BIDEN-NETANYAHU DISCUSSION :** పశ్చిమాసియా ఉద్రిక్తతల మధ్య ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఫోన్ లో 30 నిమిషాల పాటు సంభాషించారు. తాజా పరిస్థితులపై సమీక్ష జరిపారని వైట్ హౌస్ అధికార ప్రతినిధి కెరైన్ తెలిపారు. లెబనాన్ లో సామాన్యులకు

తక్కువ నష్టం జరిగేలా చూడాలని బైడెన్, నెతన్యాహును కోరారని కెరైన్ తెలిపారు. తాజా సంక్షోభం కారణంగా పౌరుల మరణాలు పెరగడంపై బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. ఈ నెల 1న తమపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడికి ప్రతిదాడి జరిపేందుకు వ్యూహాలు రచిస్తున్నామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలెంట్ తెలిపారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ ప్రతిదాడి భీకరంగా ఉండబోతుందని ఆయన హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల కారణంగా 6 లక్షల మంది లెబనాన్ వదిలి వెళ్లిపోయారని ఐక్యరాజ్యసమితి వర్గాల ద్వారా తెలిసింది. ఇజ్రాయెల్- హెజ్బొల్లా మధ్య ఉద్రిక్తతల కారణంగా పరిస్థితులు క్షీణిస్తున్నాయి. **NSD**

**NT. CRICKET WOMEN :** మహిళల టీ20 ప్రపంచ కప్ పోటీల్లో భాగంగా దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో భారత్-శ్రీలంకపై 82 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేపట్టిన భారత్ 172 పరుగులు చేసింది. 173 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక జట్టు 19.5 ఓవర్లలో 90 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. **NSD**

**REV. NT. CRICKET :** మూడు మ్యాచుల టీ20 సిరీస్ లో భాగంగా ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన రెండో మ్యాచ్ లో భారత్-బంగ్లాదేశ్ పై 86 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. 222 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 135 పరుగులు మాత్రమే చేయగల్గింది. రెండు దేశాల మధ్య చివరి టీ20 మ్యాచ్ హైదరాబాద్ రాజీవ్ గాంధీ స్టేడియంలో శనివారం జరగనుంది. **NSD**

**PM – LAOS :** Prime Minister Narendra Modi will be on a two-day visit to Vientiane in Laos beginning today. Addressing a press conference in New Delhi, Secretary East in the Ministry of External Affairs, Jaideep Mazumdar said, during the visit, Mr. Modi will attend the 21st ASEAN-India Summit and the 19th East Asia Summit. Mr Mazumdar informed that this will be the Prime Minister's tenth attendance at the ASEAN-India Summit. He said, Prime Minister Modi is travelling to Vientiane at the invitation of Prime Minister of Laos, Sonexay Siphandone. Prime Minister Modi along with other heads of States of ASEAN countries will review the progress of the relations between India and ASEAN and also chart the future direction of the relationship.

**ARMY COMMANDERS CONFERENCE:** The first phase of Second Army Commanders' Conference for the year 2024 will be organised in a hybrid mode at Gangtok in Sikkim from today. The two-day conference will serve as a forum for Senior Commanders to review current operational preparedness, deliberate on critical strategies and outline future directives. Defence Minister Rajnath Singh will address the senior leadership and will be briefed on the emerging security challenges and the response of the Army in the security domain. The second phase of Army Commanders' Conference will be held in Delhi on 28th and 29th October.

**TATA – CONDOLENCES:** Renowned industrialist and philanthropist Ratan Tata passed away last night in Mumbai at the age of 86. He had been undergoing treatment at a private hospital and was in critical condition. The Maharashtra government has announced that Ratan Tata's final rites will be performed with full state honours. President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have expressed grief over the demise of Ratan Tata. In a social media post, the President said that with the demise of Ratan Tata, India has lost an icon who blended corporate growth with nation building, and excellence with ethics. In his condolence message, Vice President Jagdeep Dhankhar said that Tata was a towering figure of Indian industry, whose contributions towards building a self-reliant Bharat will forever be an inspiration to entrepreneurs in India and beyond. In a social media post, the Prime Minister said that he is in deeply pained by Ratan Tata's passing away. Mr Modi said, Tata had passion towards dreaming big and giving back to the society. Prime Minister said Tata was at the forefront of championing causes like education, healthcare, sanitation and animal welfare in the country. Mr Modi said, Ratan Tata was a visionary business leader with compassionate soul and an extraordinary human being. Prime Minister said, Tata provided stable leadership to one of India's oldest and most prestigious business houses. In a social media post, Home Minister Amit Shah said Ratan Tata selflessly dedicated his life to the development of the nation. The Home Minister said, whenever he met Tata, his zeal and commitment to the betterment of Bharat and its people amazed him.

**PREZ – VISIT :** President Droupadi Murmu will be on a seven day state visit to Algeria, Mauritania and Malawi from this Sunday. Briefing reporters in New Delhi, Secretary (Economic Relations) Dammu Ravi said, India is looking at a stronger partnership with Africa. He said, the visit is coming at a time when the African Union has become a prominent member of the G20 during India's presidency last year. Mr Ravi said, Africa constitutes 54 countries and this is the core of the global South. He said, Prime Minister Narendra Modi has taken a lot of interest in driving the global south agenda. Mr Ravi said, the partnership with Africa is very important and critical for our own growth and for the growth of the global south. He informed that the economic partnership between India and Africa is growing and the bilateral trade is almost 100 billion dollars annually.

**CABINET-BRIEFING:** The government today approved the supply of fortified rice to reduce anemia and micro-nutrient deficiency. Addressing a press briefing on Cabinet decisions in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, this is a step towards inclusive development ensuring nutrition security. He said, the total financial implication over the scheme will be over 17 thousand crore rupees. Speaking on the Vikas Bhi Virasat Bhi initiative, the Minister said, India has a rich maritime heritage and this rich maritime heritage needs to be preserved and developed. He said that the government has approved the National Maritime Heritage Complex in Lothal, Gujarat. He said, this will showcase country's rich and maritime heritage. Mr. Vaishnaw said, Prime Minister Narendra Modi has emphasized the development of infrastructure in the border areas. He said, the government has approved the construction of two thousand 280 kilometers of roads which will be built in border areas of Rajasthan and Punjab. He said the projects will cost more than four thousand 400 crore rupees. He said, this will improve rural livelihood, and ensure easier access and connectivity.

**KARNATAKA - MALDIVES PRESIDENT :** The President off Maldives Mohamed Muizzu and first lady Sajidha Mohamad arrived in Bengaluru on a two-day trip. The dignitaries were received by the Karnataka Higher Education Minister, Dr M C Sudhakar. The Governor Thaawarchand Gehlot has hosted lunch for the visiting guests at Raj Bhavan. The Maldives President is scheduled to interact with Industry leaders. Karnataka Chief Minister Siddaramaiah, while speaking at the meeting in Raj Bhavan expressed pleasure at knowing that the first lady Sajidha Mohamad studied in Bengaluru. He

also welcomed the interest shown by Maldives to partner with the leading IT industries of Bengaluru. The Chief Minister also proposed to have trade ties with Maldives to promote Karnataka handicrafts and handlooms. The Maldives President and the First Lady have scheduled departure to Maldives today

**HARYANA -BJP :** After the victory of the Bharatiya Janata Party in Haryana, activities have intensified to form the government for the third time in the state. In this election, acting Chief Minister Nayab Singh Saini was the face of the Bharatiya Janata Party for the Chief Minister. Even during the election campaign, Home Minister Amit Shah had announced from the stage that if the Bharatiya Janata Party forms the government, Nayab Singh Saini will be the Chief Minister. In response to a question asked by the media to the acting Chief Minister about making him the Chief Minister of the state again, Mr. Naib Singh said that this decision will be taken by the Parliamentary Board and the Legislature Party. On the other hand, after gaining a majority, today the State President of the Bharatiya Janata Party Mohan Lal Baroli and acting Chief Minister Nayab Singh met Prime Minister Narendra Modi in New Delhi. According to sources, during the meeting, there was a discussion on formation of a new government in Haryana and swearing-in during the meeting. It is noteworthy that the Bharatiya Janata Party is going to form the government in the state for the third time. This is the first time that the people of Haryana have given a party a chance to form the government for the third time in a row. The Bharatiya Janata Party has got 48 seats out of 90 seats.

**BIDEN-NETANYAHU DISCUSSION :** US President Joe Biden held conversation over phone with his Israeli Prime Minister Benjamin Netanyahu last night. White House spokeswoman Karine Jean-Pierre described the 30-minute phone call as direct and productive. The spokeswoman said, conversation covered a range of issues, with a particular focus on the ongoing West Asia conflict involving Iran. This call marked the first publicly announced discussion between the two leaders since August. One key topic of the conversation was Mr Biden urging Mr Netanyahu to minimize harm to civilians in Lebanon, especially in the densely populated areas of Beirut. White House officials said, Biden administration has expressed concerns over the growing civilian toll amid the conflict. The discussion took place against the backdrop of escalating tensions in the region. Israeli Defense Minister Yoav Gallant issued a stern warning in a video broadcast on Israeli media last night, vowing retaliation for a failed Iranian missile attack on Israel earlier this month. Mr Gallant declared that Israel's response would be deadly, precise, and surprising. The conflict has had devastating consequences in Lebanon, where Israeli airstrikes have forced over 6 lakh people to flee their homes, with an additional 3 lakh reportedly leaving the country, according to the United Nations. The humanitarian crisis continues to worsen as tensions between Israel and Hezbollah intensify.

**NT. CRICKET WOMEN :** In ICC Women's T20 World Cup, India registered their biggest-ever margin of victory in Women's T20 World Cup history, beating Sri Lanka by 82 runs in the Group 'A' match at the Dubai International Cricket Stadium, Dubai last night. Earlier, Indian team won the toss and opted to bat. Batting first, India put up a score of 172 runs. Chasing a target of 173 runs, Sri Lanka were all out for 90 runs in the 19.5 overs.

**REV. NT. CRICKET :** In Men's Cricket, India stormed to a resounding 86-run victory over Bangladesh in the Second T20 International, sealing the three match series 2-0 with a game to spare at Arun Jaitley Stadium in New Delhi tonight. This victory marks the biggest margin of win by runs for India against Bangladesh in T20I history, surpassing their previous record of a 50-run victory in North Sound during the recent T20 World Cup. Chasing a target of 222 runs, Bangladesh made 135 for 9 wickets in the stipulated twenty overs.